
డపడుచు
కట్నం..
తటవర్తి

ఉదయం ఎనిమిది గంటలైంది.

శుక్రవారంకదా అని తలకు పోసుకొని కురులార బెట్టుకుంటోంది శశికళ పొడుగైన శిరోజాలు వంకీలొంకీలుగా కనువిందైన కృష్ణవేణి రూపును ధరించాయి శివధనురాకారంలోవున్న ఆమె కనుబొమల మధ్యగా అరుణకుంకుమ థళథళ మెరుస్తోంది పాలపిట్టరంగు ఖటావ్ వాయిలుచీర, గులాబి రంగు జాకెట్టు ఆమె నిండైన శరీరానికళికి వింత సొబగు నిస్తున్నాయి

రేడియోలో సినిమాపాట యమునాతరంగిణి ఝరీవేగంతో ఉద్రూత లూగిస్తోంది రేడియో బల్లముందు కుర్చీలో కూర్చుని శిరోజాలను భుజాలమీదుగా ఉరోజాలను కప్పేలా వేసుకొని చెక్కుటద్దాలకు చేతులుచేర్చి ఆ పాట వింటోంది శశికళ

పాట అయిపోగానే ఆమె దృష్టి రేడియోకి ప్రక్కగావున్న ఫోటోస్టాండులోని రామం చిత్రంపై పడింది చిరునవ్వులు చిందే ఆ ముఖం తనను పిలుస్తున్నట్లే అనిపించిందామెకు పలువరుసపై మధురహాసం వెల్లివిరిసింది

సినిమామాట గుర్తుకువచ్చి ఖండిత దృక్కులతో ఫోటోపైకి నయనాస్త్రాలు కొల్లలుగా గుప్పించింది. రామం క్రితంరోజు ఎవరో స్నేహితులతో— సినిమాకు వెళ్ళానని, పదకొండుగంటలకి వచ్చి చెప్పాడు ఎంటర్టైనింగ్గా వుందంటే తన నెందుకు తీసుకువెళ్ళలేదని "కలహాంతరిత" కాబోయింది తను కాని స్నేహితుల బలవంతంపై వెళ్ళానని మళ్ళీ తనను తీసుకువెడతానని చెప్పి తెల్లవారు ఝామునే ఆఫీసు పనిమీద క్యాంపు వెళ్ళిపోయాడు అంతగా చూడాలనివుంటే యీవేళ రాత్రి తనను చూసిరమ్మన్నాడు రామానికి తనని నొప్పించటం యిష్టముండదు

ఈ ఆలోచనలలోంచి గత సంవత్సరంలోకి వెళ్ళిందామె మనస్సు తాను బి ఎస్సి, రెండవ సంవత్సరం చదువుతుండగానే రామంతో పెళ్ళయింది రామం తమ పెళ్ళయిన రెండు నెలలకే ఎల్ ఐ సి ఎగ్జామినేషన్కివెళ్ళి ప్యాసవటం, సెలక్షనువచ్చి ఉద్యోగం దొరకటం—తానత్తారింట్లో అడుగుపెట్టిన వేళావిశేషమన్నారు పెద్దలు. తానందు కెంతో ఉప్పొంగిపోయింది రామాని కుద్యోగం దొరికిననాటినుండి అతని కూడా వెళ్ళిపోవాలని ఉబలాటపడింది అతన్ని విడిచి క్షణం ఉండలేనేమోననుకుంది కాని తను కూడ బిఎస్. సి, పరీక్షలు వ్రాస్తేకాని తీసుకువెళ్ళనన్నాడు పెళ్ళయ్యాక యింకా చదువెందుకని తాను నిర్లక్ష్యం చేయబోయినా రామం ఆ అవకాశ మివ్వకుండా బుజ్జగించి చెప్పాడు. తా నతనిమాట తీసివేయలేక తలవొకచోట, తనువొకచోట అయినా కష్టపడి చదివి పరీక్షలు వ్రాసింది. ఆ వెంటనే రామంచేత తల్లిదండ్రులకు చెప్పించి అతని వెంట వచ్చేసింది. ఈ వూళ్ళో తా మిద్దరూ కలిసి కాపురం పెట్టి నెలా పదిహేనురోజు లయింది. ఆనందంగా క్షణాల్లా గడిచాయి యిన్నాళ్ళూ.

రామం ఒకటి రెండుసార్లు క్యాంపు వెళ్ళటం మూలాన తానిప్పు డలవాటుపడిపోయిందికాని లేకపోతే, అతన్ని విడచి ఒక్క రాత్రి కూడా గడప

"ఏం! బొమ్మలా నిలబడిపోయావ్?" అని... ఆమె చెక్కిలి నతడు తా కేవరకు ... తేరుకోలేదు.

లేకపోయేది పక్కింటి ఇందం, శ్యామలలతో బాగా స్నేహం కలవబట్టి రామం లేనప్పుడు ఏదో కాలక్షేపం అయిపోతోంది ఆనాడు అలకపాన్పుమీద రామం తన తండ్రివద్ద రేడియో సంపాదించినా రామంపై తా నలిగినప్పు డిదే ఉపయోగపడుతోంది. ఆ భావం తట్టేసరికి చిన్నగా తనలో నవ్వుకుంది శశికళ

"ఏమండీ! " అని గుమ్మంవద్ద ఎవరిదో పిలుపు వినపడేసరికి ఆలోచనలలోంచి తేరుకొని తల ప్రక్కకుతిప్పింది

ఆమె శశికళకంటె రెండు మూడేళ్ళు పెద్దది జార్జెట్చీరమడతల్లో గులాబి పువ్వులావుంది చేతిలో వెల్వెట్ హేండ్బ్యాగు, ఎడమ చేతికి రిస్టువాచి, కాళ్ళకు స్లిప్పర్సు, మెడలో మంగళసూత్రం చిన్న జిగినీ గొలుసు, బర్మాముడిలో యిమిడిన శిరోజాలు—ఇట్టే ఆకర్షించే అరుణాధరాలపై చిరునవ్వు—రెండు క్షణాల్లో యివన్నీ పరిశీలించింది శశికళ.

ఉపాధ్యాయుడు — సింహాం బొమ్మవె య్యండిరా పిల్లలూ.
ఒక విద్యార్థి-సింహాం అంటే చచ్చేంత భయంసార్.
రాకూర్ శ్యామసుందర్ సింగ్
(అశ్వారావుపేట)

మందహాసంతోనే, "లోపలికిరండి" అని ఆమె నాహ్వానించింది శశికళ

ఆమె వచ్చి యింకో కుర్చీలో కూర్చుంది. రెండు నిమిషాల సేపు ఆ గదినంతా పరిశీలించటంతోనే ఆమె గడిపింది ఆధునికత్వం, నాగరికత, హైందవత్వం, ప్రతిబింబించి మనస్సు నాకట్టుకునే నేలా వుందాగది. అట్లా అలంకరించినందు కామె కళ్ళతోనే శశికళ కభినందనలు తెల్పటం, చిరునవ్వుతో శశికళ కృతజ్ఞత తెల్పటం జరిగిపోయాయి

"మీ పేరు?" అని అడిగింది శశికళ.

"అరుణ" అంది ఆమె. శశికళ తన పేరు అడగగానే చెప్పింది

ఆమె సభ్యతచూసి, "ఎందుకు వచ్చారు?" అని అడగలేకపోయింది శశికళ వచ్చినామె వచ్చిన పని చెప్పకుండా వెళ్ళదుకదా అని సరిపెట్టుకుంది.

"ఈ యింట్లో రెండో పోర్షన్ ఖాళీగా ఉందిట కదండీ!" అంది ఆమె

శశికళ కెక్కడలేని ఉత్సాహం ఉబికి వచ్చిందామెమాట వినేసరికి— ఆ డాబాలో తాము ప్రవేశించిన పది రోజులకే బదిలీఅయి రెండో వాటాలోని ఉద్యోగి సతీసమేతంగా వెళ్ళిపోయాడు. ఇంటాయన సుందర రామయ్య తన తండ్రి సుబ్బారావుకు పరిచయస్తుడు అందువల్లనే యింత పెద్ద పట్టణంలో సర్వ సౌకర్యాలతో వున్న యీ యిల్లు సులభసాధ్యమైంది కాపరానికి సుందర రామయ్య ఎక్కడో రెండు మైళ్ళ దూరాన తన సొంతమేడలో వుంటున్నాడు. ఎవరైనా యిల్లు కావాలంటే సరియైన రేటు తనస్థానే రెండవ పోర్షన్ని అద్దెకు కుదర్చవచ్చని అనుమతి యిచ్చేసాడు రామానికి. అందుకనే 'టులెట్' బోర్డు బయట కట్టేసాడు రామం ఆ పోర్షన్లోకి ఎవరైనావస్తే మరింత ఆసరాగా వుంటుందని శశికళ భావన. ఎవరైనా యిల్లు కావాలంటూవస్తే బాగుండునని ఆమె నెల రోజులనుంచి తపస్సు చేస్తోంది—ఇప్పుడు అరుణ ఆ మాట అనేసరికామె ఎగిరి గంతేసినట్లయింది

"అయినా ఉత్సాహాన్ని బయటకు కన్పడనీయక "అవునండి. మీకు కావాలా?"అని అడిగింది శశికళ.

"అందుకే కదండి వచ్చాను అద్దెంత?" అని అడిగింది శశికళ.

"మా యింటాయన సుందర రామయ్యగారు ముప్ఫయ్యైదు రూపాయిలకయితే ఒప్పుకోమన్నారు. ముందు యిల్లు చూసుకోండి"

ఎవరూ లేరుకదా అని అప్పుడప్పుడూ ఆ పోర్షన్ కూడా వాడేస్తున్నారు శశికళా రామంలు. మూడు గదులున్న ఆ పోర్షన్చూసి ఫర్వాలేదన్నట్లు తలపంకించింది అరుణ

"ఎలక్ట్రికల్ అండ్ వాటర్ చార్జెస్ మనమే భరించాలి..." అంది శశికళ నవ్వుతూ

"ఇంట్లో ఉండవల్సింది మనం కదా! వోనర్ హిరణ్యాక్షవరాలను తీర్చక తప్పదుగా!"అంది అరుణ.

"ఆయన యింటి యజమాని వరాలుగా ఎందుకు భావిస్తాడు, నిబంధనలు పెడతాడు కాని .."

"పోనీ ముప్ఫయి రూపాయిల కొప్పుకొంటారేమో! . ."

అసలు పాతిక ముప్ఫయి రూపాయల కయితే ఒప్పుకోమని సుందర రామయ్య రామంతో చెప్పాడు. ఆ విషయం శశికళకు తెలును అద్దెకు వచ్చేవారు ఎట్లాగా బేరం ఆడక మానరని ఆమె భావన ఇంటాయనకు లాభం చేకూర్చి మెప్పు పొందుదామనే ఉద్దేశ్యంతో ఐదు రూపాయలు పెంచి చెప్పింది శశికళ. అనుకున్నట్లుగా అరుణ అడిగేసరికి లోపల నవ్వుకుంది

" ఒప్పించవచ్చులెండి. మీరు మొదటినెల అద్దె ఎడ్వాన్సుగా యివ్వాలి. అలాగయితేనే యింటాయన ఒప్పుకోమన్నారు" అంత్యనిష్ఠూరంకన్న ఆది నిష్ఠూరమే మేలన్నట్లు భావించింది శశికళ.

"అది పట్టణంలో ప్రతి యింటి విషయంలోను మామూలేగా!" అంది అరుణ చిరునవ్వుతో.

అనవసరంగా పెడసరంగా మాట్లాడానేమోనని బాధ పడింది శశికళ. ఇంట్లో గదులన్నీ చూపించింది. రామం వివరాలు అడిగి తెల్సుకుంది అరుణ. ఎడ్వాన్సు ముప్ఫయి రూపాయలు శశికళచేతుల్లో పెట్ట బోయింది అరుణ. ముందెంత నిష్కర్షగా ప్రవ ర్తించాలనుకుందో అంతనీరైపోయింది శశికళ.

"ముందే యివ్వట మెందుకులెండి! మీరెప్పుడు వచ్చి చేరతారు? మీ వివరాలు చెప్పారేకాదు" అంది శశికళ.

"మా వారి కీ వూరు బదిలీ అయింది. నిన్న రాత్రి యిక్కడకు చేరుకొని హోటల్లో గది తీసు కున్నాం. వారి మిత్రుడెవరో యిక్కడ తప్పకుండా పోర్షన్ దొరకవచ్చని చెప్పారుట. ఈ వేళే ఆయన ఆఫీసులో జాయిను కావాలి. అందుకని వివరాలు కనుక్కుంటూ నేనే యిక్కడికి వచ్చేసాను. ఇప్పుడు వెళ్ళి ఆయనవస్తే తీసుకువస్తాను ఎప్పుడయినా యిచ్చేదేగా!" అంటూ శశికళ చేతుల్లో మూడు పదిరూపాయల నోట్లు బలవంతంగా పెట్టింది అరుణ. ఆ చనువుకి శశికళ అరుణతో ఏన్నాళ్ళ నుంచో పరిచయముండి, సన్నిహితురాలైనట్లు ఫీలయింది.

"త్వరగా వచ్చెయ్యండి" అంది శశికళ.

"తప్పకుండా! ఏదైనా బదిలీ రావటమంటే నాకెంతో బాధ. మీలాగే ఎవరో ఒకరు అత్యంత సన్నిహితులైపోతారు. వాళ్ళను వదలి వెళ్ళాలంటే చచ్చే టంత బాధ. ఇంత త్వరలో మీలాంటి ఆత్మీయులతో అనుబంధం కుదురుతుందని నేనీ వూళ్ళో అడుగు పెట్టినప్పుడనుకోలేదు. మరి నేను వెళ్ళిరానా?" అంది అరుణ చిరునవ్వుతోనే.

అరగంటకాలేదు యిద్దర్కీ పరిచయం కల్గి. అయితే, ఎన్నాళ్ళనుంచో పరిచయస్తులైనట్లు అనుభూతిచెందారు. అరుణ వెళ్ళిపోయాకకాని రేడియో ఇంకా పాడుతూనే ఉందని శశికళకు తెలియలేదు. చిన్నగా నవ్వుకుని రేడియో కట్టేసి ఆశాపాట కూనిరాగం తీస్తూ వంటపనిలోకి దిగింది. శశికళ, అరుణతో పరిచయాన్నే తల్చుకుంటూ.

గంటన్నరలో వంట పూర్తిచేసింది శశికళ. అవవి కానిస్తూనే జడ వేసుకుంది. వస్తానన్న వ్యక్తి వ్యవధిలోపుగా రాకపోతే మనస్సులో అసంతృప్తి, ఆవే దన పేరుకుపోతాయి. అరుణ యింకా రాలేదేమిటా అని పదే పదే అనుకోసాగింది శశికళ. ఈ లోపుగా ఉబలాటం ఆగక పక్కింటి శ్యామలకు, ఇందిరకు అరుణ తమ రెండో పోర్షన్‌లో ప్రవేశించడానికి వచ్చిన విషయం చెప్పింది.

ఉదయమే పూలవాడు మల్లెపూలుయిచ్చి వెళ్ళాడు. అవి దండగా గ్రుచ్చింది శశి. అరుణ వస్తుందికదా అని రెండు ముక్కలుగాచేసి ఒకటి తన తలలో తురుముకుంది. రెండోది రేడియోబల్లపై పెట్టింది. ఆమె యిల్లంతా కాలుగాలినపిల్లిలా తిరగసాగింది. రెండోపోర్షన్‌లోని తమ సామాను లన్నీ తీసివేసి శుభ్రం చేసింది.....ఇన్ని పనులు చేసినా అవి యాంత్రికంగా జరిగిపోయినట్లయింది. తర్వాత వాలుకుర్చీలో పడుకొని వార పత్రిక తిరగ వేస్తూ, క్షణక్షణమూ వీధిగుమ్మంవైపు తల త్రిప్పుతూ, వీధిలోంచి వెళ్లే ప్రతి రిక్షా చప్పు డుకూ బయటకువచ్చి చూసి నిరుత్సాహపడుతూ,

తన ఆరాటనకు తానే నవ్వుకుంది.

సరిగ్గా పదకొండూ పదకొండునిమిషాలకు అరుణ రిక్షాలో వచ్చింది. ఆమె కూడా ఒక సూట్‌కేసు మాత్రం ఉంది. చిరునవ్వుతో శశి ఎదురైంది. "ఇంత ఆలస్యమైందేం?" అంటూ.

"ఏదీ, ఆయన తిరిగి వస్తేగా! చూసి చూసి నేనే బయలుదేరి వచ్చేసాను. ఎక్కడైనా పరిచయ స్తులు కనుపిస్తేచాలు కబుర్లు పెట్టుకు కూర్చుం టారు. ఇక, ఇక్కడో పెళ్ళామనే ప్రాణి పడిగాపులు పడివుంటుందని జ్ఞాపకముండదు మీవారి విషయం నాకు తెలియదుకాని యీ మొగాళ్ళంతా ఇంతేనా అనిపిస్తుంది నామట్టుకు నాకు ......"

"నేనంటే మా వారికి భయంలెండి" అంది శశి నవ్వుతూ.

"—ఏమిటి? అలకపాన్పు ఎక్కుతారనా? అన్నట్లు మీది క్రొత్తకాపురంకదూ! అది సహజ మేలెండి....హోటలు వాడితో ఆయనవస్తే యీ యింటికి రమ్మని చెప్పమని ఎడ్రసు యిచ్చి వచ్చే సాను. సామాను మేము రైలులో వచ్చేముందు పేక్‌చేయించి వచ్చాము. అవి వచ్చేవుంటాయి. ఈయనవస్తేగాని విడిపించుకోటానికి వీలుండదు.."

"పోనీలెద్దురూ! ఈవేళరాకపోతే, రేపు తెచ్చుకో వచ్చు. ముందు మీరు భోజనానికి లేవండి"

"నేను హోటల్లో తినివచ్చానండి. మీ కిప్పు డీ శ్రమ ఎందుకు?"

"ఇదేనా మీరనే ఆత్మీయత? వెంటనే వస్తా రని పడిగాపులుపడి కూర్చున్నాను. హోటల్లో భోజనం ఎందుకు చేసారు? భోజన మిక్కడే చేద్దు రుగాని అని ముందే చెప్తే తినేసి వస్తారని సంకో చించి మాట్లాడకూరుకున్నాను. ఆఖరికి చెప్పక పోవటంతో యిట్లా చేసారన్నమాట! అయినా మీరు నాతో భోజనంచేసి తీరవల్సిందే! ఈవేళ మా వారు లేకపోవటంతో అసలు భోజనంమీదకే దృష్టిపోలేదు...." అంది శశికళ గోముగా.

"అయితే భోజనం చేయకుండ నాకోసం నిరీ క్షిస్తూ కూర్చున్నారన్నమాట!"

"అవును. మరి త్వరగా లేవండి"

శశికళ బలవంతం చేయటంతో అరుణ మాట తీసివేయలేకపోయింది. ఇద్దరూ ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు ముగించారు. తర్వాత రేడియోతో కొంతసేపు కాలక్షేపం అయింది. ఇంతలో పక్కింటి ఇందిర, శ్యామల వచ్చారు. పరి చయాలయ్యాక మహిళామండలి కార్యక్రమా లపై కబుర్లు సాగాయి.

రెండుగంటల కొక రిక్షా ఆ యింటి ముందా గింది. ఆ రిక్షాలోంచి దిగుతున్న వ్యక్తినిచూసి "ఆయనే మావారు" అంది అరుణ. ఇందిర, శ్యామల అతని రాకతో వెళ్ళిపోయారు. అరుణతోపాటు నిల బడింది శశికళ. ఒక్కసారి మాత్రం అతన్ని పరీ క్షగా చూసింది. తానిదివరకతన్నెక్కడో చూసినట్లు జ్ఞాపకం.....కాని గుర్తు రాలేదు ఎంత ఆలోచిం చినా.

అతను చిరునవ్వుతోనే "గుడ్‌లక్! ఆడవాళ్ళదే పైచేయి అయ్యింది. మనం తీసుకున్న పోర్షను చూపించండి అరుణాదేవీ!" అన్నాడు. ముగ్గురూ నవ్వుకున్నారు.

ఇల్లంతా పరీక్షించాక "చాలా బావుంది.....ఆ! అన్నట్లు మీవారేరండి?" అని అడిగి శశికళ వివరాలు తెల్సుకున్నాడతను. ఆ దంపతులకు కాఫీ యిచ్చి తాను త్రాగింది శశికళ.

"అరుణా! నీ ముఖం చూస్తుంటేనే తెలు స్తోందిలే—కందాకొట్టేసావని. అందుకనే, చద్దన్నం తిన్నమ్మ మొగుడాక లెరుగదన్నారు మన పెద్దలు" అన్నాడతడు నవ్వుతూ.

"ఆహా! అది పెద్దల కాలంలో తథ్యము సుమతీ— అనుకోవచ్చు. ఇప్పట్లో బయటకు వెళ్ళిన పతి దేవులు హోటల్లో చొరబడకుండా పతివ్రతలుగా తిరిగి రారని మాకు తెలుసు కనుక నిరభ్యంతరంగా మూడు పూటలా భోజనం చేసేస్తాం...." అంది అరుణ.

"చిన్న ఎమెండ్‌మెంట్! మేముకాదు పతివ్ర తలం మీరు కాని మేము సతివ్రతలం కొండొకచో."

"అబ్బ! పోదురూ!" అంది అరుణ. ముగ్గురూ పకపక నవ్వుకున్నారు.

"నే నాఫీసులో జాయినింగ్ రిపోర్టుయిచ్చి యిట్లా వస్తున్నాను. ప్రొద్దున్న నాకు తగిలిన మిత్రు డెవరో తెలుసా? శేషగిరి. వాళ్ళ కంపెనీలో కాంపిటేషన్ ఒకటి వుందిట. మంచి ఫోటో ఒకటి కావాలని పీకమీద కూర్చున్నాడు.

"అంటే!.....కొంపదీసి నా ఫోటో యిస్తానని చెప్పివచ్చారేమిటి?" అంది అరుణ.

"ఆహా! అందుకనే నీ కోసం వెతుక్కుని యిప్పుడే వచ్చాను."

"లేకపోతే ఏ రాత్రో రాచకార్యా లయ్యాక వచ్చే వారుకదూ! .....అది సరే, నన్నడక్కుండా నాఫోటో యిస్తానని ఎందుకు మాటిచ్చారు?"

"ఏమండీ! ఏదో తప్పు చేసినట్లు నామీద ఫైర యిపోతోంది చూసారా! ఇందులో మనకు వచ్చిన నష్టంలేదుకదా! అందాల పోటీకి వెడదామని ఉర్రూ తలూగే వనిత లెందరులేరు?" అన్నాడతడు శశి కళతో. ఆమె నవ్వి వూరుకుంది భార్యా భర్తల వాదన వింటూ

"ఒకరు పొగడా లనుకునే అందం నాకక్కర్లేదీ

(44 పేజీ చూడండి)

మాష్టారు-"దండం దశ గుణం భవేత్" అన్నారురా పెద్దలు.

శిష్యుడు-అవుతే కమండల మండి—

రాముచాయుడు (రావికమతం)

ఆడపడుచు కట్నం

(18-వ పేజీ తరువాయి)

లెండి" అంది అరుణ కోపంగా.

"పోనీ, యీ ఒక్కసారికీ నామాట దక్కించు. నీఫోటో చిన్న దొకటి నా పర్సులో వుందిగా! అది చూసి నీది ఫోటో జెనిక్ ఫేస్ అని తప్పకుండా ఫోటోలో ప్రైజు కొట్టవచ్చని వాడు వేపించుకు తిన్నాడు......"

"......మీరు వేగిపోయి కరిగిపోయారు విరుద్ధంగా. అంతేగా! డబ్బాశ చూపాడా?"

"అట్లా అపార్థం చేసుకుంటే -నేనేమి చెప్పను? వాడు బాల్యమిత్రుడు—నోరు తెరిచి అడిగాడు కదా అని ఒప్పుకున్నాను. ఇంత నిలేస్తావని తెలిస్తే మాటిచ్చేవాడిని కాదు" అని ముఖం చిన్నబుచ్చుకున్నాడతను.

శశికళ చిన్నగా నవ్వి "ఈ కాంపిటేషన్‌లో పాల్గొనేటందుకు మీరు సంతసించాలి కాని, ఇట్లా నిరుత్సాహపడతా రెందుకు? అంతగా ఆయనట్లా అడుగుతుంటే మీరు బెట్టుచేస్తారేమిటి? !" అని అరుణతో అని, "......ఆమె తరఫున నేను మాటిస్తున్నాను. ఫోటోకి ఎప్పుడు రావాలి?" అని అడిగింది అతన్ని

"సరిగ్గా నాల్గు గంటలకి ప్రభాత్ స్టూడియోలో ఉండాలి. ఈ రాత్రే ఫోటో తయారయి పోవాలి. నే నిప్పుడు మళ్ళీ ఆఫీసుకు వెళ్ళాలి. నే నక్కడ కల్సుకుంటాను ఏమంటావ్ అరుణా!" అన్నాడతడు.

"తప్పదుగా! ఎప్పటికైనా మగవాళ్ళదే జయం" అంది అరుణ

"అది ప్రత్యక్షంగా అనిపిస్తుంది. కాని పరోక్షంగా ఆడవాళ్ళదే అసలైన విజయం శశికళగారూ! మీరూ రండి. అరుణా! సాధ్యమైనంతవరకు నీ నగలన్నీ పెట్టుకునిరా! అది ముఖ్యమని చెప్పాడు శేషగిరి. ఇక నేను వెడతాను లేకపోతే, నాల్గు గంటలకల్లా మిమ్మల్ని స్టూడియోదగ్గర కల్సుకోలేను" అని బయటకు నడిచా డతను. అరుణ యింకా ఏదో చెప్పబోయింది. కాని అతను వినిపించుకోలేదు.

"ఎప్పుడూ యింతే!–ఇట్లాంటి అవాంతర మేదో తెచ్చి గాలిలా వచ్చి గాలిలా వెళ్ళిపోతారు. ఈయనతో మహచెడ్డ చిక్కుగావుంది" అంటూ కుర్చీలో కూలబడింది అరుణ ఇద్దరూ నవ్వుకున్నారు

"అన్నట్లు నగలన్నీ పెట్టుకుని రమ్మన్నారు. కదూ!" అంది శశికళ. ఆ మాట అనేసరికి అరుణ ఉలిక్కిపడ్డట్టయింది. ఛచాం! ఈయనో ఎపుడూ యింతే! నగలన్నీ పెట్టుకురమ్మన్నారు కాని, హోటల్లోని పెద్ద పెట్టె తీసుకు రాలేదు అందులో ఉన్నాయి అవన్నీ తాళం చెవులు తనదగ్గరే ఉంచుకున్నారు. ఆడవాళ్ళం—మనం అజాగ్రత్తలో ఉంటామట! ఇప్పుడాయన చేసిన పనేమిటో! ఇందాకనేకదా యీవేళ "బేవకూఫ్" ఆఖరిఆట కదా అని వెడదామనుకున్నాం. పైగా మీరు చూడాలని ఉబలాటపడుతున్నారు కూడా!" అంది అరుణ.

"అనుకున్నట్లుగా జరిగితే మనకు సమస్యలే ఉండవుగా!" అంది శశి నిరుత్సాహంగానే

"ఏమైనాసరే. మీ సినిమా ప్రోగ్రాం చెడకొట్టడ నికి వీల్లేదు. ఫోటో తీయించుకున్న వెంటనే ఆయన రాక పోయినాసరే మనిద్దరం వెడదాం. ఇప్పుడీ నగల గొడవ ఎట్లాగా అని ఆలోచిస్తున్నాను. కలిగిఖర్మం లేకాదరిద్రం — అన్నట్లుగా వుంది మెడలో యీ జిగినీ గొలుసు తప్పించి మరోటిలేదు నాకు వెయ్యి రూపాయలు ఖరీదుచేసే చంద్రహారం, నెక్లెసు, పాపిడి పిందిరీలు మొదలైనవన్నీ ఉన్నా పట్నం కాపురం వచ్చాక ఎబ్బెట్టుగా వుంటుందని ఎప్పుడూ పెట్టెలోనే ఉంచటం అలవాటయి పోయింది"

"పోనీ, నావి యిస్తాను. పెట్టుకోండి. ఫోటో అయిపోయాక తీసేసేవాటికోసం యింత ఆందోళన ఎందుకు?"

"స్టేషనులో కొచ్చిన సామాన్లు విడిపించుకువచ్చి యింటికి చేర్చటంలేదు; ఆఖరికి రేపటినుంచయినా వంట ప్రారంభించడానికి కావల్సిన సరకులు తెచ్చుకోవటంలేదు ఇంట్లో యిటువంటివి చూడరుకాని ఎవరో మిత్రుడికి మాటిచ్చారుట! నేను ఎంత కష్టంతోచినా ఆయనమీద చాడీలు ఎవరితోను చెప్పను. మీరు మనసిచ్చి మాట్లాడుతున్నారు. కనుక హృదయంలో ఉంచుకోలేక పోతున్నాను. ఆయనకు, నాకు ఎప్పుడూ యిటువంటి చోటనే తగవులు వస్తాయి. ముందింటగెల్చి రచ్చ గెల్వమనే సిద్ధాంతం నాది. అబ్బే! ఏ ఎండకా గొడుగు పట్టాలంటారాయన. మా మనస్తత్వాలు మీకు వింతగా కనిపిస్తాయి కదూ!" అని నవ్వింది అరుణ

"విడాకులవరకు వెళ్ళకుండా చూసుకుంటే భార్యాభర్తలమధ్య పొరపొచ్చాలు, జీవితానుభవాలకు గీటురాళ్ళుగా ఉంటాయి—అని అంటూ వుంటారు మావారు అనుభవిస్తున్నప్పుడు సుఖదుఃఖాల మధ్య వూగులాడినా జరిగినవి తల్చుకుంటే తర్వాత మనకే నవ్వువస్తుంటాయి."

"మీ దాంపత్య జీవితం స్వల్పమే అయినా అనుభవాలు వంటపట్టాయన్నమాట!"

"అన్నమంతా చూడాలా—ఒక్క మెతుకు పట్టుకుంటే చాలదూ!" అని నవ్వి అలారం టైంపీస్ వైపు చూసింది శశి "అబ్బా! అప్పుడే మూడు దాటింది. అయితే, మీ రొక్కరే స్టూడియోకి వెళ్ళండి. నేను వంట పూర్తి చేసుకొని థియేటర్‌కి వస్తాను. అక్కడ కల్సుకుందాము"

"మీకు చాల శ్రమ యిస్తున్నాము"

"అట్లా అంటే నాకు కోపం వస్తుంది స్నేహితుల మధ్య శ్రమ అనే దానికి తావెక్కడుంది?"

"పోనీ మనమంతా హోటల్లోనే భోజనం చేద్దాము లెండి"

"ఎందుకు; వృథాగా డబ్బు ఖర్చుపెట్టడం? అయినా నేను స్టూడియోకివచ్చి చెయ్యవల్సిన పనేమీలేదుగా, చేతులు కట్టుకొని నుంచోవటం తప్ప. సరిగ్గా ఐదున్నరకి థియేటర్‌కి వచ్చెయ్యండి. ఈలోపలే మీపని అయిపోతే యిక్కడికే వచ్చెయ్యండి"

పెట్టెలోని రాళ్ళ నెక్లెసు, చంద్రహారం, మరో జిగినీ గొలుసు తీసియిచ్చింది శశి తానే స్వయంగా అలంకరించింది అరుణ మెడలో.

"ఈ నెక్లెసుకంటె నాదింకా పెద్దది. ఈ చంద్రహారం మీద అదయితే యింకా బాగుండేది" అంది అరుణ.

"అటువంటిది మా పక్కింటి ఇందిరవద్ద వుంది. పోనీ, అది తెస్తాను."

"ఎందుకు లెస్తురూ! ఇవి చాలు. గంగిరెద్దువేషం వేసుకున్నట్లుగా వుంటుంది...."

"ఛ! అట్లాగంటారేమిటి? మీరివి వేసుకుంటే చాల బాగున్నారు. ముద్దుపెట్టుకోవాలనిపిస్తోంది" అంది శశి నవ్వుతూ.

"హతోస్మి. మీకు కూడానా? అయితే మీరు యింటికి రాగానే దిష్టితీసే సరంజామా సిద్ధం చేసి ఉంచండిసుమా! నా కంత పట్టింపు లేకపోయినా మావారి తాపత్రయం అట్లా వుంటుంది. విచిత్రంగావుంది కదూ! అందరి ఎదుటకు తీసుకు వెళ్ళాలి; అట్లా చేస్తే దిష్టి తగులుతుంది. అవ్వా కావాలి బువ్వా కావాలి అన్నట్లుగా వుంది.. సరే మూడున్నరయింది. మరినే వెడతాను. మీరు మా కోసం ఎదురు చూడకండి. థియేటరుకివెళ్ళి అంతగా పిక్చర్ మొదలయితే హాల్లోకి వెళ్ళిపొండి. ఆయన రాకపోయినా నేను వస్తాను" అని హేండ్ బ్యాగు తీసుకుంది అరుణ.

"నగలు తీసేస్తారేం?"

"ఇక్కడినుంచీ ఎందుకు వేసుకెళ్ళటం? అందరి కళ్ళూ వీటిమీదే ఉంటాయి స్టూడియోకి వెళ్ళాక పెట్టుకోవచ్చు" అని నవ్వి వాటిని చేతి సంచీలో పెట్టుకొని బయటకు నడిచింది అరుణ ఆమెను వీధిగుమ్మంవరకు సాగనంపింది శశికళ.

చకచకా గంటన్నరలో వంట పూర్తి చేసింది. ఆ దంపతులతో గడిపిన క్షణాలు పదే పదే గుర్తుకు వచ్చి లోలోపల నవ్వుకుంది శశికళ వాళ్ళింతో సన్నిహితులయినట్లు అనుభూతి చెందింది... రామం రాత్రికికాని రానని చెప్పాడు. కనుక సినిమాకి వెళ్ళినా ఫర్వాలేదు అరుణతో అనుబంధం రామానికిచెప్పి ఆశ్చర్యంలో ముంచాలనుకుంది శశి. ఇట్లా ఏదేదో ఆలోచిస్తూనే అన్ని పనులు చక్కబెట్టుకుంది ఈ లోపల పనిమనిషివస్తే చేయించుకోవల్సిన పని పూర్తి చేసుకుంది.

గులాబి రంగు జార్జెట్‌చీర కట్టుకొని, నీలి రంగు వెల్వెట్ జాకెట్ తొడుక్కుంది వేరే రాళ్ళ నెక్లెస్ చిన్నదివుంటే వేసుకుంది. అది ఉద్యోగం దొరికిన క్రొత్తలో రామం కొన్నాడు సాధారణంగా బయటకు వెళ్ళినప్పుడల్లా అది ధరించటం ఆమె కలవాటయిపోయింది. వేనిటీబేగ్ చేత్తో పట్టుకొని యింటికి తాళంవేసి, బయలుదేరింది—ఆ లోపలే ఇందిర, శ్యామల ఒకసారివచ్చి వెళ్ళటం, సినిమా ప్రోగ్రాం విషయంచెప్తే తమకు తీరికలేదని చెప్పటం జరిగిపోయింది.

సరిగ్గా పావు తక్కువ ఆరు గంటలకి థియేటర్‌కు రిక్షాలో చేరుకుంది శశి. ఆమె వొళ్ళంతా కళ్ళు చేసుకొని అరుణకోసం చుట్టూ చూసింది. ఆమె కనపడకపోవటంతో వాళ్ళింకా స్టూడియో

ముంచి రాలేదనుకుంది.

పది నిమిషాలసేపు హాలు బయటనే నిలబడి నిరీక్షించింది. వచ్చేపోయేవాళ్ళ దృష్టులన్నీ తనపైనే ష ంతో ఆమెకు కొంచెం గర్వం కల్గించినా ముళ్ళమిద ముంచున్నట్లనిపించింది. వాల్‌పోస్టర్లకంటె తనమీదనే ఎక్కువ మంది దృషి పడటం జనావళి సంకుచిత్వానికి, అసభ్యతకు తార్కాణమనుకుంది. మనసులో బాధపడినా, పైకి విమర్శించినా ఫలితముండదని ఆమెకు తెలుసు.

ఇంతలో టిక్కట్లు యివ్వటం ఆమె దృష్టిలో పడింది. అంతగా అరుణవస్తే లోపలికి రాకపోదనుకుని బాల్కనీ టిక్కట్లు తీసుకొని హాల్లోకి వెళ్ళింది శశికళ. అప్పటికే న్యూసురీలు రన్ అవుతోంది. అయినా, శశికళ చూపులు ద్వారం వద్దనే ఉన్నాయి. 'ఇంకా రాలేదేమిటి! ఇంకా స్టుడియోలో పని పూర్తి కాలేదేమో!'' అని ఎన్నిసార్లనుకుందో ఆమెకే తెలియదు.

అంతలో సినిమా మొదలుపెట్టారు. పావుగంట సేపటివరకు ఆమె సినిమా కథలో లీనంకాలేకపోయింది . ఇంటర్వెల్ వరకూ అరుణ విషయం మర్చిపోయింది. ఒక్కసారి హాల్లో మెర్క్యురీ లైట్లు వెలిగేసరి కులిక్కిపడి వాస్తవికతలోకి వచ్చింది.

బాల్కనీ అంతా కలయజూసింది. ఆఖరిరోజు మూలాన ఆట్టే జనం కూడ లేరు. అరుణకాని, ఆమె భర్తకాని కనిపించక పోవటంతో ఆమె గుండె లెందుకో దడదడ కొట్టుకున్నాయి. మనస్సు పరిపరి విధాల పోయింది. అంతవరకు స్టూడియోలో పని పూర్తి కాలేదేమోనని సరిపెట్టుకోలేకపోయింది. హాలు బయటకువచ్చి చూసినా వాళ్లెవరూ కనిపించలేదు. ఈలోపుగా ఏదైనా అర్జంటు పని తగిలిందేమో—ఒకవేళ హాలువద్దకు వచ్చేసరికి బుకింగ్ కట్టేస్తే వెనక్కివెళ్ళిపోయారేమో—ఇట్లా అనేక రకాలుగా అనుకుంది. సినిమా వదలి వెళ్ళ బుద్ధి కాలేదు. పది గంటల కింటికి చేరుకోకపోరని సరిపెట్టుకుంది. ఇంతలో పిక్చర్ బిగిన్ అవటంతో హాల్లోకి వెళ్ళిపోయింది శశికళ.

తొమ్మిదిన్నరకి సినిమా అయిపోయింది. సినిమా పరదాగానేవున్నా, వెనుకటేలా ఆమె దృష్టి వాటిమీదకు పోలేదు. హాలు బయట అరుణకోసం వెదకినా వృధా అయింది. నిరుత్సాహంగానే రిక్షాఎక్కి యిల్లు చేరింది శశికళ

తాళంతీసి యింట్లో ప్రవేశించింది. అరుణ రాలేదు . బట్టలు కూడ మార్చుకోకుండ వాలు కుర్చీలో కూర్చుండిపోయింది ఆమె కేడుపొచ్చినంత పనయింది. హాలు దగ్గరకి వస్తాననిచెప్పి అరుణ రాకపోవటంతో ఆమెపై కోపం వచ్చేసింది కళ్ళల్లో నిల్చిన నీళ్ళు చేతిరుమాలుతో ఒత్తుకుని కళ్ళు మూసుకుంది. అభిమానం ముంచుకొచ్చి కన్నీళ్ళ రూపం దాల్చింది.

అప్పుడే ఆమెకు నగల విషయం గుర్తుకు వచ్చి గుండె జల్లుమంది అరుణపై అనుమానం కల్గింది. కాని వెంటనే యింటి అద్దె ఎడ్వాన్సు యిచ్చిన విషయం, వాళ్ళ సూటుకేసు ఆ యింట్లో వుందన్న విషయం గుర్తుకువచ్చి కొంచెం ధైర్యం తెచ్చుకుంది.

పిచ్చిపిచ్చి ఆలోచనలతో మస్తిష్కం వేడెక్కింది. కణతలు బొటన వ్రేళ్ళతో నొక్కుకుంది. ఇందిరతోకాని, శ్యామలతోకాని చెపితే ఏదైనా సలహాయిస్తారేమో అనుకుంది మొదట. కాని అప్పుడు రాత్రి పదకొండు గంటలు దాటిందన్న విషయం జ్ఞప్తికివచ్చి ఆ ప్రయత్నం విరమించుకుంది. అదీగాక, తనేదో తెలివితక్కువపని చేసినట్లు కించపడుతూ ఆ విషయం ఇంకొకళ్ళ దగ్గర బయటపెట్టుకోవటం మరీ చిన్నతనంగా వుంటుందనుకుంది శశికళ.

క్షణంలో ఆశ, మరుక్షణంలో నిస్పృహ, మరొక నిమిషానికి జరగనున్నది జరక్కపోదన్న వైరాగ్యం, ఇదే తెలివి తక్కువ తనంగా రామం భావిస్తాడేమోనన్న బాధ.....యిట్లా అనేక విధాలుగా మెలికలు తిరిగిపోయింది శశికళ.

కళ్ళనీళ్ళు తుడుచుకోవాలన్న ధ్యాస కూడా లేదామెకు. ఆకలి చచ్చిపోయింది. తా నరుణచేత మోసగింపబడ్డదో, లేదో కూడా నిర్ణయించలేని అనిశ్చిత పరిస్థితిలో ఉండిపోయింది.....అట్లా వాలు కుర్చీలో ఆలోచనలతో సతమతమవుతూనే మగత నిద్ర కొరిగింది. అదైనా రాత్రి ఒంటిగంటకు.

—వీధితలుపు చప్పుడయ్యేసరికి నిద్దట్లోంచి ఉలిక్కిపడింది శశి. ఆమెలో విద్యుత్వేగం ఉత్పన్నమైంది. అరుణవచ్చి వుంటుందనుకొని గబగబవెళ్ళి తలుపు తెరిచి ఎదురుగా నిలబడిన రామాన్నిచూసి కొయ్యబారిపోయింది.

అతడు లోపలికివెళ్ళి బట్టలు మార్చుకొని వచ్చినా శశికళ గుమ్మంవద్ద అట్లాగే నిలబడిపోయింది

“ఏం! బొమ్మలా నిలబడిపోయావ్?” అని పెదవులతో ఆమె చెక్కిలి నతడు తాకేవరకు ఆమె తేరుకోలేదు. పేలవంగా తెచ్చిపెట్టుకుంది చిరునవ్వును. సమాధానమేం చెప్పాలో తోచలేదామెకు

“ఏమిటి? షికారుకాని, సినిమాకుగాని వెళ్లావా? డ్రస్సు మార్చుకోకుండానే పడుకున్నావ్!” అన్నాడు రామం వాలు కుర్చీలో వెనక్కివాలుతూ.

“సినిమాకు వెళ్ళాను.....” అంది క్లుప్తంగా. అరుణ ఆ యింట్లో అద్దెకు ప్రవేశించిన విషయం దాచటంవల్ల ప్రయోజనం లేదనిపించిందామెకు. నగలిచ్చిన విషయం తప్పించి అరుణ ఉదయమింటికి వచ్చినదాదిగా జరిగినదంతా చెప్పింది శశికళ. “.... ఇంతవరకు ఆమెకాని, ఆమె భర్తకాని రాలేదు. నాకేమిటో అర్థం కావటంలేదు.”

“ఎక్కడికి వెడతారు? ఎడ్వాన్సు కూడా యిచ్చారంటున్నావుగా! వాళ్ళను గురించి నువ్వింత ఆందోళన పడటమెందుకు?....అంత నీరసంగా వున్నావు, అన్నం కూడా తినలేదా?” అని అడిగాడు రామం మామూలుగా.

“తిన బుద్ధి కాలేదు....అబ్బా! అప్పుడే ఐదయింది” తన చేతి వాచీ చూసుకుంటూ అందిఆమె.

ఆమె చీర మార్చుకొని గృహకృత్యాలలోకి దిగిపోయింది. రామం అట్లా వాలుకుర్చీలోనే మాగన్నుగా నిద్రపోయాడు. ..ఉదయం ఎనిమిది గంటలవరకు నగలు అరుణ కిచ్చిన విషయం రామంతో చెపుదామా వద్దా అని మధనపడింది శశికళ. అరుణ రాకపోవటం ఆమెమీద మరింత అనుమానం ధృవపడేలా చేసింది..... ఇక ఆ మూగబాధ భరించలేక రామంతో చెప్పేసింది

ఆమె కళ్ళల్లో నీళ్లు నిలిచాయి రామం ఆ విషయం విని తెల్లబోయాడు. “నీకు టోకరాయిచ్చి నగలు కాజేసారన్నమాట! అట్లా ఎట్లా మోసపోయావ్?” అన్నాడు రామం విసుగ్గా.

“వాళ్ళ ప్రవర్తననుబట్టి నాకు మోసగాళ్ళని అనిపించలేదు. ఆ సమయంలో మీరున్నా అట్లాగే చేసేవారు. ఇంతకీ నేను దురదృష్టవంతురాల్ని” అంది ఆమె కించపడుతూ. ఆమె నల్లని కళ్ళు నీళ్ళు నింపుకున్నాయి.

“ఆ సూటుకేసులో అసలేవీ లేవేమో!” అంటూ రామం వెళ్ళి దానిని పరీక్షించాడు. దాని తాళం, వెంటనే వూడివచ్చింది. లోపల రెండు వాయిలు చీరలు, రెండు పుస్తకాలు తప్ప మరేమీ లేవు. “........శశీ! వీళ్ళెవళ్ళో నిన్ను పూర్తిగా మోసగించారు. నువ్వింత గుడ్డిగా మోసగింపబడతావని నే నెప్పుడూ అనుకోలేదు. విన్నెవరూ మోసగించలేరని డంబాలు పలికేదానివి. ఇప్పుడేమైంది? అనుభవానికివస్తేకాని తెలియదు” అన్నాడతడు విష్కురంగానే.

భర్త ఏమి మాట్లాడినా జరిగినదానిలో తనది కూడా కొంచెం తప్పున్నట్లు భావిస్తున్న శశికళ ఏమీ సమాధానం చెప్పలేకపోయింది ఆమెకు దుఃఖం పెల్లుబికి వచ్చింది. గదిలోకివెళ్ళి మంచంపై బోర్లగిల పడుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

పావుగంట గడిచింది. ఇంతలో “శశీ! మనింటికి చుట్టాలొచ్చారు. ముఖం తుడుచుకొనిరా!” అంటూ ఆమె దగ్గరగా వచ్చాడు రామం. గబుక్కున పైకి లేచి కళ్ళు తుడుచుకొని ఎవరన్నట్లు ప్రశ్నార్థకంగా చూసిందతనివైపు. రామం మామూలుగా చిరునవ్వు ముఖంతో ఉండటం ఆమె కాశ్చర్యమే కల్గించింది.

“బయటకు రా! ఎవరో చూద్దువుగాని” అన్నాడు రామం. ఆమె చేయి పట్టుకొని రేడియో వున్న పెద్ద గదిలోకి తీసుకువెళ్ళాడు. అక్కడ అరుణని, ఆమె భర్తని చూసి ఆశ్చర్యానందాలలో మునిగిపోయింది శశి. రామం మాట లామె కర్థం కాలేదు. వారి ముఖాలలోని చిరునవ్వు ఆమెను సందిగ్ధావస్థలో నుంచింది.

“నేనేం మోసపోలేదు! చూశారా?” అన్నట్లు రామం కళ్ళల్లోకి చూసింది శశి

“అదంతా వేరేకథలే!” అన్నట్లుగావుంది. అతని పెదవులపైన చిరునవ్వు

“మేము పిక్చరుకు రాలేదు సరికదా యింత వరకు అయిపులేమని కోపంగా వుందా మీకు!” అంది అరుణ నవ్వుతూ. అవునని, లేదని చెప్పలేని నవ్వు నవ్వింది శశికళ

“శశీ! ...” అని అరుణ భర్త పిలిచేసరికి శశికళ ఉలిక్కిపడింది. “నిన్నింక సస్పెన్సులో ఉంచటం నాకిష్టంలేదు. మీ నాన్న, పినతండ్రి మనుమడు శ్యామసుందర్ మిలటరీలోకి వెళ్ళిపోయాడని నీవు వినేవుంటావు”

“అవును. నా కెనిమిదేళ్ళున్నప్పుడు చూసాను. మళ్ళీ అతని కబుర్లు తెలియవు కాని, రెండేళ్ళనాడు కాబోలు అతనికి పెళ్ళయిందని, తల్లీ

ఇంటిల్లిపాదికి ఆనందం చేకూర్చే

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

తప్పక చదవండి !

"హయ్యో ! గబుక్కు నెవరైనా వస్తే ఇవ్వచ్చుని అట్టేపెట్టానండీ ఆ

కిసాన్ స్క్వాష్ సీసా !"

ముందు జాగ్రత్త ఉన్న ఇల్లాళ్ళందరూ, గబుక్కున ఇంటి కెవరైనా అతిథులువస్తే ఇవ్వడానికని ఎప్పుడూ అదనంగా ఒక "కిసాన్ స్క్వాష్" సీసా వేరే అట్టేపెట్టి ఉంచుతారు. చెట్టునముగ్గిన పళ్ల మంచి తీసిన ఈ రసంలో బలవర్ధకాలైన విటమినులు పుష్కలంగా ఉంటాయి. ఏడాది పొడుగునా ఏకాలమైనా ఈ పళ్ళరసం ఇవ్వచ్చు. పుచ్చుకోమావచ్చు. మరచిపోగలరు ! ఎప్పుడూ మీ యింట్లో రెండు మూడు సీసాలు అట్టేపెట్టి ఉంచుకోండి. ఆరెంజి, లెమన్ కాక మరి ఆరురకాల పళ్లరసాలున్నాయి.

కిసాన్ ప్రాడక్ట్స లిమిటెడ్, బెంగుళూరు

[IWT-KP 1315

ఆడపడుచు కట్నం

దండ్రులను కూడా తీసుకుపోయాడని మా నాన్న అమ్మతో చెప్తుంటే విన్నాను" అంది శశి

"వాడే నేను. ఆ పెళ్ళికూతురే యీ అరుణ. నెలరోజులు సెలవుపెట్టి మన బంధువులందర్నీ చూద్దామని బయలుదేరాము. బాబయ్యను చూడ్డానికి వెడితే నీవు, మీ ఆయన యీవూళ్లో ఉన్నారని చెప్పాడు. మా అక్కయ్య కూడా యీవూళ్లోనే వుంటోంది. మొన్న రాత్రి ఇక్కడకు వచ్చాము. వస్తూనే మీ ఆయన ఆఫీసుకు ఫోన్ చేసాను. అతడు, నేను కల్సుకొని విషయాలు తెల్సుకున్నాము. తాను క్యాంపు వెడుతున్నానన్నాడు ... అరుణ, నేను నిన్ను మోసగించడానికే ప్లాను వేశాము. అందుకనే యింతవరకు రాలేదు. నువ్వు చాల బాధపడి వుంటావు. ఈ పని చేసింది మేమయినా చేయించింది వేరొకరు?" అన్నాడు శ్యామ సుందర్.

"ఎవరు?" అంది శశి సాశ్చర్యంగా.

"మీవారే! ఆపని చేయమని మాకు సలహా యిచ్చారు. మీ వదిన ప్రోత్సహించింది."

"అంతాకల్సి నన్ను మోసగించారన్నమాట !" అంది శశి బుంగమూతిపెట్టి.

"అవును. ఎవరి మోసంలోనూ పడనని డంబాలు పలకవుగా యింక?" అన్నాడు రామం నవ్వుతూ.

"అయితే రాత్రి వండిన అన్నమట్లాగే వుంది. ఆ చద్దన్నమే తినండి మీరంతా. అదే మీకు శిక్ష" అంది శశికళ.

"బలేదానివి. శ్యామసుందర్ నిన్నాడపడుచుగా సత్కరిద్దామని వస్తే చద్దన్నం పెడదామనుకుంటున్నావా?" అన్నాడు రామం.

అరుణ తానే స్వయంగావెళ్ళి కుంకుమభరిణ తెచ్చి బొట్టుపెట్టింది శశికళకు శ్యామసుందర్ అందించిన కాశ్మీర్ సిల్కుచీర శశికళ చేతుల్లో పెట్టింది అరుణ ఆమె కళ్ళల్లో ఆనందబాష్పాలు తళుక్కుమన్నాయి.

"ఇప్పుడిదంతాఎందుకువదినా?" అనిఅడిగిందిశశికళ.

"నీ పెళ్ళికి మేము రాలేదుగామ్మా!" అన్నాడు శ్యామసుందర్.

"నీ పెళ్ళికివి బహుమతులు....." అంటూ శశికళనగలే ఆమె చేతుల్లో పెట్టింది అరుణ... అంతా నవ్వుకున్నారు

"మిస్టర్ రామం! ఆ శుభవార్త కూడ చెప్పెయ్యవోయ్!" అన్నాడు శ్యామసుందర్.

అరుణవైపు ప్రశ్నార్థకంగా చూసి రామం కళ్ళల్లోకి తూపులు విసిరింది శశి.

"ఆ! ఏముంది? రిజల్టు ఎ పడ్డాయనేనా! నా కెప్పుడో తెల్సు శశి ప్యాసవుతుందని" అన్నాడు రామం శశికళ చిన్నగా నవ్వి నిట్టూర్చింది

"మరి మీ అద్దె ఎడ్వాన్సు డబ్బు ." అంది శశికళ నవ్వుతూ.

"అది ఆడపడుచుకట్నం యిచ్చిందిలే మీ వదిన" అన్నాడు శ్యామసుందర్.

"కాదు. నిన్ను మోసం చేయటానికి ముందు పెట్టుబడి పెట్టింది .. ." అన్నాడు రామం నవ్వుతూ కళ్ళతో నారిసారించి తూపులు విసిరి అతన్ని మధురవేదనకు గురిచేసి మృదుమందహాసం చేసింది శశికళ తెప్పరిల్లిన హృదయంతో..... ★